www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 152 | ఆదివారం | 30, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

- మయన్మార్ భూవిలయంలో వెయ్యి దాటిన మృతుల సంఖ్య
- కూలిన భవనాల శిథిలాల్లో నుంచి మరిన్ని మృతదేహాల వెలికితీత
- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- 2376 మంది గాయపడినట్లు సైనిక ప్రభుత్వం వెల్లడి
- ఇంకా జాడ తెలియని 30 మంది



బ్యాంకాక్: మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన శక్తిమంతమైన భూకంపంలో మృతుల సంఖ్య శనివారం వెయ్యి దాటింది. దేశంలోని రెండవ పెద్ద నగరం మాండలే సమీపంలో భూకంపం సంభవించినప్పుడు కుప్పకూలిన పెక్కు భవనాల శిథిలాల్లో నుంచి మరిన్ని మృతదేహాలను వెలికితీశారు. 1002 మంది మృతి చెందారని, మరి 2376 మంది గాయపడ్డారని, మరి 30 మంది వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదని దేశంలోని మిలిటరీ సారథ్యంలోని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని, 'సమగ్ర వివరాలను ఇప్పటికీ సేకరిస్తున్నాం' అని ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలిపింది. ఒకప్పుడు బర్మా అయిన మయన్మార్‌లో సుదీర్ఘ కాలంగా, రక్తపాతంతో కూడిన అంతర్యుద్ధం సాగుతోంది. ఆ యుద్ధం ఇప్పటికే భారీ ఎత్తున మానవతావాద సంక్షోభానికి దారి తీసింది.

దేశవ్యాప్తంగా ప్రయాణం సంక్లిష్టంగా, ప్రమాదకరంగా మారుతోంది. దీనితో సహాయ కార్యక్రమాల నిర్వహణ కష్టంగా ఉన్నది. మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉంది. భూకంపం శుక్రవారం మధ్యాహ్నం సంభవించింది. భూకంపం ప్రధాన కేంద్రం మాండలేకు దూరంలో లేదు. ఆతరువాత 6.4 తీవ్రతతో భూకంపంతో సహా పలు భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అనేక ప్రాంతాల్లో భవనాలు నేలమట్టం అయ్యాయి. రోడ్లు దెబ్బ తిన్నాయి. వంతెనలు కూలిపోయాయి. ఒక డ్యామ్ పేలిపోయింది. రాజధాని నేపిదాలో దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతు పనుల్లో సిబ్బంది శనివారం నిమగ్నమయ్యారు. నగరంలో అధిక భాగంలో విద్యుత్, ఫోన్, ఇంటర్నెట్ సర్వీసులు ఇంకా పునరుద్ధరణ కాలేదు. భూకంపం అనేక భవనాలను నేలమట్టం చేసింది. వాటిలో ప్రభుత్వ ఉద్యోగుల నివసిస్తున్న పలు ఇళ్లు కూడా ఉన్నాయి. అయితే, నగరంలో ఒక సెక్షన్‌ను అధికారులు శనివారం ఇతరులకు అందుబాటులో లేకుండా చేశారు.

### థాయిలాండ్‌లో మరింత నష్టం

పొరుగున ఉన్న థాయిలాండ్‌లో భూకంపం సుమారు కోటి 70 లక్షల జనాభా గల గ్రేటర్ బ్యాంకాక్ ప్రాంతాన్ని, దేశంలోని ఇతర ప్రాంతాలను కుదిపివేసింది. ఇంత వరకు ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయని, 26 మంది గాయపడ్డారని, 47 మంది జాడ ఇంకా తెలియరాలేదని, వారిలో చాలా మంది రాజధానిలోని పాపులర్ చతుచాక్ మార్కెట్ సమీపంలోని ఒక నిర్మాణ ప్రదేశం నుంచి గల్లంతయ్యారని బ్యాంకాక్ నగర అధికారులు వెల్లడించారు. టన్నుల కొద్దీ శిథిలాల తరలింపు కోసం శనివారం మరిన్ని భారీ యంత్రాలను తీసుకువచ్చారు. అయితే జాడ తెలియకుండా పోయినవారిపై కుటుంబ సభ్యులు, మిత్రుల్లో ఆశలు సన్నగిల్లు తున్నాయి. 'వారు బతికి బయటపడాలని ప్రార్థిస్తున్నాను. కానీ నేను ఇక్కడికి వచ్చి. శిథిలాల కుప్పలు చూసినప్పుడు వారు ఎలా ఉండవచ్చు? ఏ మూల ఉన్నారు? వారు ఇంకా సజీవంగా ఉన్నారా? అని అనిపిస్తోంది. మొత్తం ఆరుగురూ సజీవంగా ఉండాలని ఇప్పటికీ ప్రార్థిస్తున్నాను' అని 45 ఏళ్ల నరుమో తోంగ్లెక్ విలపిస్తూ చెప్పింది. మయన్మార్‌కు చెందిన తన భాగస్వామి, ఆ ప్రదేశంలో పని చేసిన ఐదుగురు స్నేహితుల గురించిన వార్త కోసం ఆమె నిరీక్షిస్తోంది.

భూకంపానికి దాదాపు ఒక గంట ముందు ఒక ఫోన్ కాల్ వచ్చినప్పటి నుంచి తన కుమార్తె కన్లయానీ నుంచి తాను ఏమీ వినలేదని వేన్‌ఫెట్ పాంటా తెలిపారు. కన్లయానీ శుక్రవారం ఆ భవనంపై ఎత్తులో పని చేస్తూ ఉందని ఆమెతో ఒక స్నేహితురాలు చెప్పింది. 'నా కుమార్తె క్షేమంగా ఉండాలని, ఆమె బతికి బయటపడాలని,ఆమె ఆసుపత్రిలో ఉందని ప్రార్థిస్తున్నాను' అని ఆమె తెలిపింది. కన్లయానీ తండ్రి ఆమె పక్కనే కూర్చుని ఉన్నారు.

దేశంలోని చాలా ప్రావిన్స్‌లలో భూకంపం, తదనంతర ప్రకంపనల ప్రభావం కనిపించిందని థాయి అధికారులు తెలిపారు. ఉత్తరాన అనేక ప్రదేశాల్లో నివాస భవనాలు, ఆసుపత్రులు, చియాంగ్ మైతో సహా ఆలయాలు దెబ్బ తిన్నట్లు సమాచారం వచ్చింది. అయితే, మృతుల గురించిన సమాచారం బ్యాంకాక్ నుంచే వచ్చింది.

### మేజర్ ఫాల్ట్ లైన్‌పై ఉన్న మయన్మార్

భూకంపాలు బ్యాంకాక్‌లో అరుదు. కానీ మయన్మార్‌లో సాధారణం. దేశం సగాయింగ్ ఫాల్ట్‌పై ఉంది. అది ఇండియాప్లేట్‌ను, సుండా ప్లేట్‌నే వేరు చేస్తున్న మేజర్ ఉత్తరదక్షిణ ఫాల్ట్. ఫాల్ట్‌లో 200 కిలోమీటర్ సెక్షన్ కేవలం ఒక నిమిషంపైగా దెబ్బ తిన్నట్లు కనిపిస్తోందని బ్రిటిష్ జియోలాజికల్ సర్వే సీస్మాలజిస్ట్ బ్రియాన్ బాప్టీ చెప్పారు. కలప, ఇటుకలతో నిర్మించిన భవనాల్లో అధిక భాగం జనం నివసిస్తుండే ప్రాంతాన్ని భూకంపం కుదిపివేసిందని ఆయన తెలిపారు.

### అంతర్యుద్ధం నేపథ్యంలో ప్రకృతి విపత్తు

భూకంపం ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో రక్తం కోసం డిమాండ్ అధికంగా ఉందని మయన్మార్ ప్రభుత్వం తెలియజేసింది. పూర్వపు ప్రభుత్వాలు విదేశీ సాయాన్ని అంగీకరించేందుకు మందకొడిగా వ్యవహరించిన దేశంలో వెలుపలి నుంచి సహాయాన్ని స్వీకరించేందుకు మయన్మార్ సిద్ధంగా ఉందని మిన్ ఆంగ్ హ్లాయింగ్ చెప్పారు. మయన్మార్ మిలిటరీ 2021 ఫిబ్రవరిలో ఆంగ్ సాన్ సూచీ ఎన్నికైన ప్రభుత్వం నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. సుదీర్ఘ కాలంగా పాతుకుపోయిన మిలిషియాలు, కొత్తగా ఏర్పాటైన శక్తులతో బీభత్సకర అంతర్యుద్ధాన్ని మిలిటరీ

మిగతా 2లో..

పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు




నేడు ఉగాది పండగ సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (సోమవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.



– ఎడిటర్



# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

సూర్యాపేట, మార్చి29(వార్త వేదిక సూర్య): సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు.

దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.



# ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు

- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి..
- హెచ్ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి29(వార్త వేదిక సూర్య): నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహ దారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మా ణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడ వద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు నేనే సీఎం!

- పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కే ఉంటుంది
- కొడంగల్ నివాసంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" జిల్లా సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కొడంగల్: వచ్చే పదేళ్లపాటు తానే సీఎంగా కొనసాగుతానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ మేరకు తనకు కొడంగల్ ప్రజలు బలమివ్వాలని అభ్యర్థించారు. నేను రాష్ట్రాన్ని చూసుకుంటా. ఇక్కడ కొడంగల్‌ను కంచె వేసుకుని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారు. మరో పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్



లోనే ఉంటుంది. పదేళ్లలో కొడంగల్ అభివృద్ధి కావాలి. ఎకరం కోటిరూపాయల ధర పలకాలి అని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే.. అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడారు. మహాత్మా గాంధీని చంపినవారిని ప్రోత్సహించేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయి.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించడం వల్లే దేశంలో సామాజిక పరివర్తన జరిగింది. ప్రజలు కనిపించని దేవుడిగా అంబేద్కర్ ను కొలుస్తున్నారు. ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని

మిగతా 2లో..

## తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సిమ్లా, మార్చి29(వార్త వేదిక సూర్య): ఇతర రాష్ట్రాలలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించింది. బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ విధానంలో ఉత్తర భారత దేశంలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం లో 22 జల విద్యుత్ ప్రాజెక్ట్ ల నిర్మాణానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిమ్లాలో తెలంగాణ ప్రభుత్వం, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మరియు




ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది.

ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు, హిమాచల్ ప్రదేశ్ లోని రెండు ప్రధాన హైడ్రో పవర్

మిగతా 2లో..

## రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

- ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం
- ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవ్నరర్, సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్,మార్చి29(వార్త వేదిక సూర్య): విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# బీసీ బడ్జెట్ సవరించాలి, రూ.25 వేల కోట్లకు పెంచాలి

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలుకై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం : రాష్ట్ర కో-కన్వీనరు పైళ్ళ ఆశయ్య

**యాదాద్రి భువనగిరి,మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో బోలగాని జయరాములు అధ్యక్షతన శనివారం జరిగిన బీసీ బడ్జెట్ సవరించాలని, రూ:25 వేల కోట్లకు పెంచాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేతి వృత్తుదారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ పైళ్ళ ఆశయ్యలి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చి ఆరు నెలల లోపే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అధికార వచ్చి ఏడాది పూర్తయినా కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వెనకబడిన తరగతుల సంక్షేమని గాలికి వదిలిందని ఆశయ్య విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ సంక్షేమానికి రూ:11,405కోట్లు మాత్రమే కేటాయించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం యాట 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడానికి వెంటనే బీసీ బడ్జెట్ సవరించి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని



డిమాండ్ చేశారు. వివిధ ఫెడరేషన్లు సుమారు 20 పైగా ఏర్పాటు అయినటువంటి వాటికి పాలకవర్గా లేక ఫెడరేషన్ అన్ని కూడా నిర్లక్ష్యంగా ఉన్నాయని. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసినటువంటి వారందరికీ రూ:10 లక్షల వరకు వ్యక్తిగతరు రుణాలు అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, వివిధ సొసైటీలకు రుణాలు 30 లక్షల వరకు అందించాలని, గీత,చేనేత కార్మికులకు ఇతర వృత్తిదారులందరికీ పెన్షన్లు పెంచుతామని ప్రభుత్వ విచ్చిన హామీని మరియు గీత కార్మికులకు సొసైటీలకు ఐదు 5ఎకరాల స్థలం, రెండో విడత గొర్రెల పంపిణి, చేనేత రజక,క్షౌర,మత్స్యకారులకు ఇతర వివిధ వృత్తిదారులకు, సంచార జాతులు సంక్షేమానికి ప్రభుత్వ వచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలి ఆశయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు.మాజీ జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు, గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నరసింహ, మద్దెపురం రాజు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ ,క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతర బోయిన సత్యనారాయణ ,వృత్తి సంఘాల నాయకులు దూపటివెంకటేష్, గాజుల ఆంజనేయులు, ముదిగొండ కృష్ణ,అంతటి అశోక్, అవనిగంటి స్వామి, వడ్డేమాన్ రవి ,కట్ట మల్లేశం, ఎల్లంల సత్యనారాయణ, పాండాల మైసయ్య, పాక జహంగీర్ ,ఎరుకల బిక్షపతి, సిరికొండ దేవదాస్ ,మచ్చ భాస్కర్ ,మధ్యపురం బాల నరసింహ, కొక్కొండ లింగయ్య, గడ్డమీది సోములు. వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర కళాభారతి ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

## - కవులు, కళాకారులకు సన్మానం

**చౌటుప్పల్, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అక్షర కళాభారతి 31 వ వార్షికోత్సవం, అక్షర సేవ, అక్షర సాహితి, ఆధ్యాత్మిక సేవ.. సిద్ధాంత కౌముది.. యక్షగాన కళా రత్న..పురోహితరత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమమును పద్మశ్రీ పురస్కృతులు డాక్టర్ కూరెళ్ళ విఠలా చార్య జ్యోతి ప్రకాశం చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరెళ్ళ మాట్లాడుతూ తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి పట్టాభిషేకం చేయాలని, తెలుగు భాష పైన అభిమానం పెంచుకోవాలన్నారు.

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అలిసేరి గోవర్ధన్ మాట్లాడుతూ తెలుగు భాషలోని మాధుర్యం మాట్లాడుతున్నప్పుడు వెలువడుతున్న ధ్వని తరంగాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రపంచంలో ఏ భాషకు లేని ప్రత్యేకత తెలుగు భాషకు ఉన్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కొంతవరకు తెలుగు ఎడల అభిమానం ఉన్నప్పటికి ఉన్నత ఉద్యోగమాధ్యమంలో అవసరమని,



పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. సాహిత్య సంస్కృతిక సంస్థలు ప్రజలలో అవగాహన కలిగించడానికి కృషి చేయాలన్నారు. అక్షర సేవా పురస్కార గ్రహీత గుమ్మి రాంరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో ఇంకను జానపద కళలు జీవముతో ఉండడానికి సామాజిక సంస్థలు కృషి ఉన్నదన్నారు. భాషా సాహిత్య కళలు, రచనలు వేలుగులోకి రావాలన్నారు. ఈ సందర్భంగా అక్షర సాహిత్య పురస్కారం డాక్టర్ దాసోజు పద్మావతి కి, శ్రీ క్రోధి నామ అక్షర సేవా పురస్కారం వనం చంద్రమౌళి కి, శ్రీ నామ అక్షర సాహితీ పురస్కారం దండమూడి శ్రీ చరణ్ కు, ఆధ్యాత్మిక సేవా పురస్కారం సంస్థాన్ నారాయణపురం కు చెందిన సాధు వెంకన్న కు, యక్షగాన కళా రత్న పురస్కారం యాట వెంకటేశ్ కు, పురోహిత సిద్ధాంత కౌముది పురస్కారం బ్రహ్మశ్రీ రాళ్ల శివ రామాచార్యులకు, పురోహిత రత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కారం ను సంగారెడ్డికి చెందిన మహమ్మద్



షరీఫ్ కు, హైదరాబాద్ కు చెందిన రమాదేవి కులకర్ణి కి అందజేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు మోటె సత్తయ్య అధ్యక్షత వహించగా బడుగు శ్రీరాములు స్వాగతం చేశారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్య పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం, గానం అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, మాజీ ఎంపీపీ చిక్కా నరసింహ, సంస్థ ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య,పున్న సత్యనారాయణ, షేక్ కాజా యూసుఫ్, గుండు వెంకటేశం, కోమటిరెడ్డి మాధవరెడ్డి, గోషిక బాలనరసింహ, సునీత, విద్యారాణి, జయప్రకాష్, బొబ్బిళ్ళ శ్రీరాములు, పున్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం

## - బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కైరంకొండ అశోక్

**చౌటుప్పల్, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడచిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కైరం కొండ అశోక్ అన్నారు శనివారం చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం చిన్నకొండూర్, మరియు ఎల్లంబవి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించి ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీఓ మరియు జిల్లా కలెక్టర్ లకు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ,దూడలు బిక్షం కడారి కల్పన కందిలక్ష్మరెడ్డి, చినకని మల్లేష్ యాదవ్, కట్టకృష్ణ దిండు భాస్కర్ పబ్బు వంశీ బోయ కాడారీ ఐలయ్య సంజీవ పూర సృజన్ కుమార్, కొండూరు వికాస్, గాదె రాజు, కాయితీ ముత్యాలు,



దేవరకొండ కనకచారి, చింతపల్లి వినయ్, బాతరాజు సైదులు, యారుకల స్వామి, చీమకండ్ల మధు, బక్క యాదయ్య, ప్రసాదం రవి, శివ కేశవ్, సైదాచారి, బాలాచారి, గజ్జెల సాయి, నత్తి కృష్ణ,



దోర్నాల సాయిరాం, బాలాచారి, గౌరవ్, దోర్నాల ప్రశాంత్. పొట్టబతిని బాలరత్నం కొంగరి వేణు నామాని నరేష్ కొయ్యడి స్వామి కుమార్ పన్నాల యుగంధర్ రెడ్డి కంది దాన రెడ్డి సుర్కంటి రవీందర్ రెడ్డి సర్కంటి సంజీవరెడ్డి జల్ల శోభన్ పిల్లలమర్రి శ్రీనివాస్ కంకాల గణేష్ కంది మల్లారెడ్డి గుర్రం లింగారెడ్డి గుర్రం భాస్కర్ రెడ్డి కంది సంతోష్ రెడ్డి కంకల రామలింగం కంకల మహేష్ తాటి శివ కంకల భాస్కర్ కుంట్ల వెంకటరెడ్డి కొయ్యడ వేణు గౌడ్ ఏలే మురళి తదితరులు పాల్గొన్నారు

# మోత్కూరు ఉగాది

మోత్కూరు
ఇక్కడ
తెలుగు నూతన సంవత్సరానికి
వినూత్న స్వాగతం...

షడ్రుచులతో పోటీగా
మద్యం ఏరులై పారుతుందిక్కడ
పంచ భక్ష్య పరమాన్నాలతో
కోడి పొలావ్, మాంసం కూర ఘుమఘుమలు పొలిమేరలు దాటుతాయ్...

ఉగాది పండుగ పూట
మోత్కూరు పెద్ద బడిలో
యువతీ యువకులు
దిక్కులు పిక్కటిల్లేలా చేసే
ఓ లింగా! ఓ.. లింగా నామస్మరణకు
వసంత కోకిల సైతం వంత పాడాల్సిందే!

చల్లగా చూడు తల్లీ ముత్యాలమ్మ అంటూ...
మోత్కూరు సమర్పించే చలి బోనం..
ఏడాదంతా శ్రీ రామరక్షే!



వెండి కన్నులు
ఒడి బియ్యం,
కల్లు కావడిలతో
మశూచి కి వేయి కళ్ళ బోనంతో..
మొక్కులు తీర్చుకునే
గొప్ప నైన వేడుక
మోత్కూరు ఉగాది..

పుట్ల కొలది పంట కోసం
గ్రామ దేవతల చుట్టూ
అలంకరించిన ఎడ్ల బండ్ల ప్రదర్శనలు
ఇంటికో బండి చొప్పున
పోటీ పడీ మరీ
మూడు చుట్లు కొట్టే వాహనాలు
ఒంటి చేత్తో యువత బైక్ విన్యాసాలు

తెలుగు రాష్ట్రాలకే విభిన్నం
మోత్కూరు ఉగాది బోనం!

తరతరాల సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గ్రామ పెద్దల తీరు
కొత్త ఊపు తెచ్చే యువత జోరు
ఆట, పాటలతో
బోనమెత్తే మోత్కూరు ఆడ బిడ్డల తీరు
చూసి తీరాల్సిందే
పండుగ చేసి తీరాల్సిందే!

డప్పు చప్పుళ్ళ కోలాహలం
ముత్యాలమ్మ బోనాల సమర్పణ
సాయంత్రం పంచాంగ శ్రవణం
బంధు మిత్రులతో విందు భో
ఆద్యంతం వినూత్నం
మోత్కూరు ఉగాది బోనం!
పోయి చూసి తీరాల్సిందే
మోత్కూరు ఉగాది బోనం!

ఓ..లింగా! ఓ...లింగా!!

- కోమటి మత్స్యగిరి (ఛత్రపతి)
మోత్కూరు,8501005710.
కవిత సేకరణ : బుర్ర శ్రీను మోత్కూరు రిపోర్టర్



# ఘనంగా జన్మదిన వేడుకలు

## మండల బజరంగ్దళ్ యంగ్ డైనమిక్ యువ నాయకుడు కొత్తపల్లి మధుసూధన్ రెడ్డి

**మొయినాబాద్,మార్చి 29(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన మండల బజరంగ్దళ్ యంగ్ డైనమిక్ యువ నాయకుడు కొత్తపల్లి మధుసూధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు చిలుకూరు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువా బొకేతో సన్మానించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ దీవించారు. జన్మదిన వేడుకలలో చిలుకూరు గ్రామ యువ నాయకులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం సాగిస్తోంది. భూకంపం తరువాత కూడా తమ దాడులను సైనిక దళాలు కొనసాగించాయని, కరెన్ని రాష్ట్రంగా కూడా పిలుస్తున్న ఉత్తర కయిన్ రాష్ట్రంలోను, దక్షిణ షాన్ రాష్ట్రంలోను మూడు వైమానిక దాడులను సైనిక దళాలు జరిపాయని ఫ్రీ బర్మా రేంజర్స్‌ను స్థాపించిన మాజీ యుఎస్ ప్రత్యేక దళాల జవాను డేవ్ యూబ్యాంక్ తెలియజేశారు.

1990 దశకం నుంచి మయన్మార్‌లో పోరాట శక్తులకు పౌరులకు సహాయం అందజేసిన మానవతావాద సహాయ సంస్థ ఫ్రీ బర్మా రేంజర్స్. తాను కార్యకలాపాలు సాగిస్తున్న ప్రాంతంలో చాలా గ్రామాలను మిలిటరీ ఇప్పటికే ధ్వంసం చేసిందని, అందువల్ల భూకంపం ప్రభావం అంతగా లేదని యూబ్యాంక్ 'అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి)'తో చెప్పారు. 'ప్రజలు అడవిలో ఉన్నారు. భూకంపం సంభవించినప్పుడు నేను అడవిలో ఉన్నాను. అది శక్తిమంతమైనది. కానీ, చెట్లు కేవలం కదిలాయి. కనుక బర్మా సైన్యం భూకంపం తరువాత కూడా దాడి కొనసాగిస్తుండడం కన్నా దాని వల్ల మాకు ప్రత్యక్ష ప్రభావం లేదు' అని ఆయన తెలిపారు. ప్రభుత్వ దళాలు మయన్మారళ్‌లో అధిక భాగంపై నియంత్రణ కోల్పోయారు. అనేక ప్రదేశాలు అపాయకరంగా లేదా సహాయక బృందాలు చేరుకోవడం అసాధ్యమైనవిగా ఉన్నాయి. యుద్ధం వల్ల 30 లక్షల మందికి పైగా నిర్వాసితులయ్యారని, సుమారు రెండు కోట్ల మంది ఆపన్నులుగా ఉన్నారని ఐక్యరాజ్య సమితి తెలియజేసింది.

**మయన్మార్‌కు వెళుతున్న రక్షక, సహాయ బృందాలు**

మయన్మార్ మిలిటరీకి ఆయుధాలు సరఫరా చేసిన అతిపెద్ద దేశాలు చైనా, రష్యా. ఆ రెండు దేశాలు మానవతావాద సహాయంతో ముందుకు వచ్చిన దేశాల్లో ముందు ఉన్నాయి. వైద్య కిట్లు, జనరేటర్లతో పాటు 135 మందికి పైగా రక్షక, సహాయక సిబ్బందిని, నిపుణులను తాను పంపినట్లు చైనా వెల్లడించింది. తాను 120 రక్షక, సహాయక సిబ్బందిని, సప్లయిలను పంపినట్లు రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలియజేసింది. భారత్ కూడా అన్వేషక, సహాయక బృందాన్ని, వైద్య బృందాన్ని పంపింది. తాము ఆదివారం 50 మందిని పంపుతామని మలేషియా తెలిపింది. కాగా, అంతర్జాతీయ సంస్థల ద్వారా తాను 2 మిలియన్ డాలర్లు విలువ చేస్తే మానవతావాద సహాయం అందజేస్తానని దక్షిణ కొరియా ప్రకటించగా, యుఎన్ సహాయ కార్యక్రమాలు ప్రారంభించేందుకు 5 మిలియన్ డాలర్లు కేటాయించింది. యుఎస్ సహాయం అందజేయబోతున్నదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం వెల్లడించారు. అయితే, విదేశాలకు సాయంలో ట్రంప్ ప్రభుత్వం బాగా కోతలు పెట్టిన దృష్ట్యా ఆయన హామీ గురించి కొందరు నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం

మొదటి పేజీ తరువాయి..

ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు) మరియు మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగ స్వామ్యం అవుతాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ రాష్ట్ర క్లీన్ - గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది.

**ప్రధానాంశాలు:**

తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన ఒప్పందం.

- సెలి (400 MW), మియార్ (120 MW) జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం.
- తెలంగాణ Clean & Green Energy Policy 2025 ప్రకారం 2030 నాటికి 20000 MW, 2035 నాటికి 40000 MW పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యం.
- హిమాచల్ జలవనరుల వినియోగం ద్వారా, తెలంగాణ ప్రజలకు తక్కువ ఖర్చుతో, విశ్వసనీయమైన, పర్యావరణ హిత విద్యుత్ సరఫరా.
- హైడ్రో విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువ, థర్మల్ పవర్ తో పోల్చినపుడు మరింత ఆర్థికంగా.
- హిమాచల్‌లో సంవత్సరానికి 9-10 నెలలు హైడ్రో పవర్ ఉత్పత్తికి అనుకూల వాతావరణం.
- ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ పద్ధతిలో చేపడుతుంది. ఇది అంతర్రాష్ట్ర విద్యుత్ సహకారానికి గొప్ప ఉదాహరణ.

ఈ ఒప్పందం తెలంగాణ-హిమాచల్ మధ్య బలమైన సంబంధాలకు ప్రతిబింబం. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వ విధానం విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా సాగుతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు మా కృషి సాగుతుంది," అని పేర్కొన్నారు.ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, SPDCL CMD ముషారఫ్ ఫరూఖి, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు నేనే సీఎం!

మొదటి పేజీ తరువాయి..

పెట్టుకుని ఆయనను ఆరాధిస్తున్నారు.అలాంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రతీ చోట సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని చాటుతున్నాం.ముఖ్యమంత్రిగా నాకు ఈ బలం ఈ శక్తి మీరిచ్చింది.అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కేసీఆర్ రావడంలేదు. వచ్చినవాళ్లకు ఓనమాలు కూడా రావు. చెప్పినా నేర్చుకోరు.సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్ కు పోయిందని వాళ్లకు దుఃఖం. అందుకే కొడంగల్ ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు. రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. కొడంగల్ ను కంచె వేసుకుని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారు. పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్ కే ఉంటుంది. పదేళ్లలో కొడంగల్ ను గొప్పగా అభివృద్ధి చేసుకుందాం. ఇక్కడ కొంతమందిని రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని, భూసేకరణను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు అక్కడ ఏర్పాటు చేసే కంపెనీల్లో ఇంటికి రెండు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది.పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






# పేదల వైద్య సేవలకు సహకారం : పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్,మార్చి 29(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ చెక్కులు నిరుపేదల వైద్యానికి ఉపయోగించేలా కృషి చేశామని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 60 మంది రోగులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజురైన చెక్కులను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ శనివారం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ శ్రీకాంత్, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్,మార్చి 29(వార్త వేదిక సూర్య):** రంజన్ మాసం పురస్కరించుకొని సీతాఫాల్మండి డివిజన్ రెడ్ క్రాస్ హాస్పిటల్ లోని ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందుగా ముస్లిం సోదరి సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఇఫ్తార్



విందులు సర్వమత సౌభా తృత్వాన్ని చాటుతాయని పేర్కొన్నారు. పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ శ్రీకాంత్, రాసూరి సునిత, లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, యువనేతలు రామేశ్వర్ గౌడ్ బెజ్జంకి రాజేష్ , పాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా మార్కండేయ నగర్ ఆలయాలలో ప్రత్యేక పూజలు, ఘనంగా అన్న వితరణ కార్యక్రమం

**మైలర్‌దేవ్‌పల్లి, మార్చి 29(వార్త వేదిక సూర్య):** అమావాస్య సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మార్కండేయ నగర్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో అన్న విరతణ





కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అన్న విరతణ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా శ్రీ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని అన్నారు.అమ్మ వారి దేవాలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న విరతణ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న విరతణ ఘనంగా కొనసాగింది. స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావడం అభినందనీయమని నిర్వాహకులు అన్నారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ, "అన్నదానం కోటి గోవుల దానం ఫలితంతో సమానం. ఏది లోపించినా బ్రతకగలం, కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నిటిలోకెల్లా అన్నదానం మిన్న. ఇది ఏకైక దానం, దీనిని స్వీకరించిన వారు సంతృప్తిగా ఉంటారు," అని అభిప్రాయపడ్డారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తిపరచలేకపోవచ్చు, కాని అన్నదానం మాత్రం భక్తులను సంపూర్ణ సంతృప్తికి చేర్చుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, దాతలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# వీరన్నగుట్ట కాలనీలో పర్యటన : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, మార్చి 29(వార్త వేదిక సూర్య):** ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట నందు శనివారం పర్యటించారు ఉత్తర భాగంలో బస్తి దవాఖాన ప్రక్కన పది కాలనీవాసులకు దాదాపు 150 ఇండ్ల పరిసరాల్లోసరిఅయిన డ్రైనేజీ ఔట్ లేట్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పక్కన ఉన్న ప్రైవేట్ స్థలం



నుంచి డ్రైనేజీ నిర్మాణం కొరకు స్థల యజమాని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దగ్గరి సన్నిహితులు కావడంతో వారిని ఉదయం అట్టి ప్రదేశానికి స్థల యజమాని రాజేందర్ తమ్ముడు జితేందర్ ని పిలిపించి ప్రజల డ్రైన్స్ సమస్యలు వారికి వివరించారు.అందుకు వారు స్పందించి సుధీర్ రెడ్డి కోరిక మేరకు కొంతమేర స్థలం ఇవ్వడానికి అంగీకరించారు.దాదాపు 560 ఫీట్ల పొడుగు రెండు ఫీట్ల డయా లైన్ వేయడం జరుగుతుంది అని



తెలిపారు.పెద్ద డ్రైన్స్ సమస్యకు పరిష్కారం లభించింది అని తెలిపారు.కాలనీవాసులు స్థల యజమానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇట్టి స్థలం ఇచ్చిన వారికి సుధీర్ రెడ్డి తరుపున ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం అలాగే స్వాతి రెసిడెన్సీ దగ్గర ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా గతంలో అబ్దుల్లాపూర్ మెట్ ఏం.ఆర్.ఓ, అబ్దుల్లాపూర్ మెట్ సర్వేయర్, హయత్ నగర్ ఏం.ఆర్.ఓ, సర్వేయర్ గార్ల దగ్గరకు మా భా.ర.స పార్టీ సీనియర్ నాయకులను ఇచ్చి వారిచే పలు దఫాలుగా ట్రంక్ లైన్ గురించి మాట్లాడించడం జరిగింది ట్రంక్ లైన్ ఔట్ లేట్ కలపడం విషయంలో పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ప్రస్తుతం మళ్ళీ కొందరు అట్టి ఔట్ లెట్ విషయంలో అడ్డుపడడం జరుగుతున్న విషయం మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో అట్టి ప్రదేశాల్లో అధికారులచే పర్యటించి చుట్టుపక్కల కాలనీలు(బాలాజీ నగర్,లక్ష్మీ భవాని కాలనీ, టీ నగర్,కె.వి.ఎన్.రెడ్డి కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ,అంజలి రెసిడెన్సీ,స్వాతి రెసిడెన్సీ,లక్ష్మీ ప్రసన్న కాలనీ తదితర కాలనీలు) ట్రంక్ లైన్ పనుల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.కాలనీవాసులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి,అనిల్ కుమార్,చంద్రారెడ్డి,నర్సింగ్,శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,ఆకుల సత్యం,మహేందర్,నాగార్జున రెడ్డి,సురేష్ రెడ్డి,శ్రీకాంత్ ఇరిగేషన్ అధికారులు శుక్లాజ,సతీష్ పలువురు నాయకులు,చుట్టుపక్కల పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# నీటిని వృథా చేయవద్దు.. వర్షపు నీటిని ఒడిసి పట్టుకొందాం

### అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ఎం.అశోక్

**చందా నగర్, మార్చి 29(వార్త వేదిక సూర్య):** జలమండలి మరియు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా జల సంరక్షణ మరియు ఇంకుడు గుంతల నిర్వహణ ఇందులో భాగంగా యమ్ ఐ జీ. కాలనీ ఫేస్ I మరియు11లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ & అసోసియేషన్ అండ్ సీనియర్ సిటిజెన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ లో నీటి సంరక్షణ మరియు నీటి పొదుపు గూర్చి మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ప్రెసిడెంట్ మాట్లాడుతూ నీటి వృధాని అరికట్టాలని జల సంరక్షణకు కృషి చేయాలని అన్నారు.

వాటర్ ఎయిడ్. అబ్రహం మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భజలు పెంపొందించుకోవాలని కాలనీ వాసులకు తెలియ జేసారు. జలమండలి మీర్జా రహీమ్ బేగ్ మాట్లాడుతూ యమ్ ఐ జీ కాలనీలో నగర్ లో వృధా నీటిని అరికట్టాలని తెలిపారు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ నగరవాసులకు నీటిని అందించేందుకు జలమండలి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది ఎండ కాలములో నీటి ఇబందులు రాకుండా మనం నీటిని కొంత పొదుపు చేసుకుంటు న్నాయితే నీటికి ఇబందులు రాకుండ ఉంటాయాన్నారు పైపుతో ఎవరు వాహనాలను కడగం వంటివి మానుకోవాలని సూచించారు ఇంట్లో నల్లలకు లికేజీ లేకుండా చూసివాలని సొసైటీ మెంబెర్స్ కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో సొసైటీ మెంబెర్స్ కాలనీలో ప్రజలు జలమండలి లైన్ మెన్స్, స్టాఫ్ అభ్యుదయ సొసైటీ కోఆర్డినేటర్స్ సూర్య, విశ్వనాథ్ చారీ. పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చిన పద్యాల పోటీలు!

### నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పద్యాల పోటీలు మరియు గుణింతలా పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**మైలర్‌దేవ్‌పల్లి, మార్చి 29(వార్త వేదిక సూర్య):** విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా, రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ను శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ అధ్యక్షత వహించగా, ఒకటి నుండి ఐదో తరగతి విద్యార్థుల కోసం పద్యాల పోటీలు మరియు గుణింతలా పోటీలు నిర్వహించారు.

పద్యాల పోటీలో విద్యార్థులు 20 పద్యాలు చెప్పి వాటి తాత్పర్యాన్ని వివరించారు. గుణింతలా పోటీలో 30 ఎక్కల వరకు చదివి, వాటిని వెనుక నుంచి కూడా శబ్దవంతంగా చెప్పారు. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, "విద్యార్థులలో



సృజనాత్మకతను, భాషా ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాము" అన్నారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ, "బాల్య దశలోనే పిల్లలకు సాహిత్య ప్రేరణ కలిగించేందుకు మా క్లబ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" అన్నారు.

సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "మన పూర్వీకుల వారసత్వాన్ని రక్షించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయి" అన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ, "విద్యార్థుల భాషా అభివృద్ధికి, సాంస్కృతిక అవగాహన పెంపుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయుక్తం. పాఠశాల తరపున భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందిస్తాము" అన్నారు.

మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ హేమలత మాట్లాడుతూ, "ఇలాంటి సాంస్కృతిక మరియు విద్యా సంబంధిత పోటీలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడతాయి. భవిష్యత్తులో కూడా మా సంస్థ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కట్టుబడి ఉంటాం" అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ , సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ హేమలత, ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

# బౌద్ధనగర్ డివిజన్ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### - కార్పొరేటర్ కంది శైలజ

**సికింద్రాబాద్, మార్చి 29(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరియు బౌద్ధనగర్ డివిజన్ ప్రజలకు స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ...ఈ ఉగాది పండగ మీ జీవితంలో కొత్త ఆశలతో పాటు కొత్త ఆరంభాలను, విజయాలను తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాను. అదేవిధంగా పండగ మీ ప్రియమైన వారితో ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.





## తొలి ఉగాది..

పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతో
తుంపర, తుంపరులుగా
చినుకుల బాణాలు విడుస్తూ ...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
పండిన కొత్త చింత పులుపు వగరు మామిడి ఉరింపులు పలుకగా భిన్నసంస్కృతులకు బహు
పునాది వేస్తూ వచ్చింది తొలి ఉగాది..!
సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి చైత్ర మాసపు ఊసులు చెప్తూ గండు కోయిల తీయని పాటలతో స్వాగతం సుస్వాగతం పలుకగా
వచ్చింది తొలి ఉగాది..!
పంచభూతాలు దీవించగా...
చావిడలో పంచాంగ శ్రవణాలు
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
తెలుగు లోగిళ్లలోన మామిడితోరణాలు,
షడ్రురుచులతో ఉగాదిపచ్చడి...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
మీకు మీ కుటుంబ సభ్యులకు
విశ్వావసు నామ సంవత్సర
ఉగాది పండుగ శుభాకాంక్షలు
2025



**శ్రీమతి మంజుల పత్తిపాటి**
**(కవయిత్రి)**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.**



## అసలు సిసలు ఉగాది


ప్రకృతికి శోభ తెచ్చే కాలం ఉగాది,
భూమాతకు రంగులద్దిన చోద్యం ఉగాది,
ప్రతి హృదయంలో ఆశలు నింపే ఉగాది,
స్వాగతమమ్మా విశ్వావసు తెలుగు సంవత్సరాది !!

కోయిల కూతల సరాగాలతో,
వేప పూతల పరిమళాలతో ,
సుఖదుఃఖాలే మధుర అనుభూతులని,
షడ్రుచుల పచ్చడితో తెలుపుతావు !!

రాశి ఏదైనా వయసు ఏదైనా,
భవిష్యత్తుపై ఆరాటమే పంచాంగ శ్రవణం,
రాజ్యపూజ్య మవమానాలూ ఆదాయ,
వ్యయాలపై ఏడాదంతా ఎడ తెగని పోరాటం !!

ప్రతి ఉగాదీ తేవాలి మనిషికి పురోగతి,
యుద్ధాలూ ఆకలి చావులు లేని మానవ జాతి,
తిండి పెట్టే రైతు కళ్ళల్లో ఆనందాశ్రువుల రాశి,
తెస్తావన్న ఆశలతో విశ్వావసూ నీకు స్వాగతం !!

ప్రభవ నుండి అక్షయ వరకు అరవై ఉగాదులూ,
మంచీ చెడుల మేళవింపుల పలు జ్ఞాపకాలు,
కోటి ఆశలతో క్రొంగొత్త ఊసులతో వస్తున్న,
విశ్వావసు ఉగాదికి స్వాగతం సుస్వాగతం !!



**- కొండా మోహన్, డిఎఫ్ఓ , హైదరాబాద్**





# మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ చర్యలు తీసుకుంటాం

### - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 29(వార్త వేదిక):** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో ఏప్రిల్ 5 నుండి 13 వ తేదీ వరకు పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు, ఎన్నో రాజ్యం గాలు తెచ్చారని, ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, అట్టడుగున బలహీన వర్గాల పేద ప్రజలకు వారి స్ఫూర్తిని తెలియ జేయాలని, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువు, భోజనం సదుపాయాలు ఇవ్వడమే లక్ష్యంగా తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిష నర్ రాజలింగం, ఎస్సీడీడబ్ల్యుఓ వసంత కుమారి, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాం సుందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

### - దాసరి పాండు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.

**బొమ్మలరామారం, 29మార్చి( వార్తా వేదిక సూర్య):** అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. శనివారం సిపిఎం పార్టీ పోరుబాటలో భాగంగా మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ శోభారాణి కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్లు, రుణమాఫీ ,ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వడంలేదని అన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్ల దరఖాస్తు పెట్టుకోవడానికి ఆన్లైన్లోకి వెళ్తే సైటు ఓపెన్





కావట్లేదనేదన్నారు. ప్రజలు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని ప్రభుత్వం మాత్రం గొప్పలుగా చెప్పుతూ అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెబుతుందన్నారు.

ఇది సరైనది కాదని చిత్తశుద్ధితో ప్రజా సమస్యలను పరిష్కారం చేసే విధంగా ఉండాలన్నారు. దీంతోపాటు మండలంలో సుమారు 20 గ్రామాలకు సాగునీరు త్రాగునీరుకు ఉపయోగపడే షామీర్పేట చెరువును రిజర్వాయర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు బ్రహ్మాచారి, పున్నమ్మ, లక్ష్మయ్య ,యాదగిరి , దేశెట్టి సత్యనారాయణ, మోకు దేవేందర్ రెడ్డి ,ముద్దం మసూదన్ రెడ్డి, గోల్కొండ బ్రహ్మాచారి, లక్ష్మి, సునీత, రేణుక ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న రీతిలో మోత్కూరులో ఉగాది ఉత్సవాలు..

### ఊరంతా ఒక్కటై ముత్యాలమ్మకు బోనాలతో స్వాగతం





**మోత్కూరు మార్చి 29 (వార్త వేదిక సూర్య):** తెలుగు రాష్ట్రాలలో ఎక్కడి లేనివిధంగా మోత్కూరులో విభిన్న రీతిలో ఊరంతా ఒక్కటై ఈ ఉగాది పర్వదిన మహిళలు ఎంతో ఇష్టంతో బోనాలు తయారుచేసి భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ దేవతలను తలుచుకొని అమ్మవారి పాటలు పాడుకుంటూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు,




లారీలు, ద్విచక్ర వాహనాలను మామిడి తోటలతో కొబ్బరి మట్టలు పూలతో అందంగా అలంకరించి బోనాల మధ్యలో ఉంటే వాటి గుండ్రంగా ప్రదక్షిణలు చేస్తారు. వాటితోపాటు పోతరాజుల విన్యాసాలు మహిళల పూనకాలు కల్లు బెల్లం పానకం సాకాలతో అమ్మవారికి నూతన వస్త్రాల సమర్పణం జరుగుతాయి.ఆలయం చుట్టూ బోనాలతో ప్రత్యక్ష అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. పాటలు పాడుకుంటూ ఇళ్లలకు చేరుకుంటారు.ఆరోజు ఊరంతా బంధుమిత్రులకు విందు భోజనాలు ఆరాగిస్తారు ఉగాది పచ్చడి ఇంటింటికి అరగిస్థారు. ఇక్కడ ఎందుకిలాలి జరుగుతుందంటే ..,.... దాదాపు 80 ఏళ్ల క్రితం మోత్కూరు పట్టణం మొత్తం కలరా( మశుచి) వ్యాధి సోకి చాలామంది మరణించారు. ఇంటికొకరికి ఈ వ్యాధి సోకి ఎంతకు తగ్గకపోవడంతో ముత్యాలమ్మ దేవత అగ్రహించిందని భావించి గ్రామ పెద్దలు అమ్మవారిని శాంతిప చేసేందుకు భవనాలను నైవేద్యంగా సమర్పించాలని నిర్ణయించారు. కోళ్లను , మేకలను బలిచ్చి ఊరు ఊరంతా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను తయారుచేసుకుని డప్పు చప్పులతో ఊరు వీపుగా బయలుదేరి ఊరు ముత్యాలమ్మ పడమర ముత్యాలమ్మకు ఆలయ వద్ద ప్రదర్శనలు చేసి నైవేద్యం సమర్పించారు.. అప్పుడు ముత్యాలమ్మ దేవతలు గ్రామ ప్రజలకు శాంతించి ఆ వ్యాధి తగ్గేలా చేసిందని పూర్వ ప్రజలు ఇప్పటికీ ఇంకా అంటున్నారు. ఆనాడు నుండి ఈనాటి వరకు ప్రతి ఉగాది పర్వదిన నాడు తూర్పు ముత్యాలమ్మ, పడమర ముత్యాలమ్మ దేవతలకు బోనాలు సమర్పించి తమ మొక్కలను తీర్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఎక్కలేని విధంగా మోత్కూరులో ఈ ఆనవాయితీ క్రమంగా జరుగుతుంది.. మోత్కూరు పట్టణంలో నివసించే ప్రజలు ఇక్కడ బోనాలు జరుగుతున్నాయని తమ బంధువులను కూతుళ్ళను , అల్లుళ్లను పిలిపించుకొని ఇక్కడ సాంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా కృషి చేస్తున్నారు.

# బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, మార్చి 29( వార్త వేదిక సూర్య):** బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాలడుగు ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు వై కమలాకర్ రెడ్డి కోరారు. మండలంలో పాలడుగు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నాడు పాఠశాల ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1950 సం..లో ఏర్పడిన పాఠశాల లోని వేల మంది విద్యార్థులు అభ్యసించారని వారు నేడు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని మాజీ ఎం.ఈ.ఓ బద్దం యాది రెడ్డి అన్నారు. ఈ పాఠశాల మరింత అభివృద్ధికై ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్న పూర్వ విద్యార్థులు వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పి ఎం .ఎస్ హెచ్.ఆర్.ఐ., ఎస్ డి ఎఫ్ నిధులతో ఈ పాఠశాల మౌలిక సదుపాయాలు సమకూర్చినట్లు, గ్రామంలోని పిల్లలందరినీ ప్రవేట్ పాఠశాల పంపకుండా ఈ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనిమాజీ సర్పంచ్ మరిపెల్లి యాదయ్య పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి చైర్మన్ పబ్బు అరుణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య , ఈ పాఠశాలలో చదువుకున్న వివిధ మండలాల్లో హొదాలో ఉన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, గ్రామ యువత ,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# మత సామరస్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

### - జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి

**మోత్కూరు: మార్చి 39 ( వార్త వేదిక సూర్య):** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని మజీద్ ఏ నూర్ వద్ద మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, పురుగుల నర్సింహ్మా ఆధ్వర్యంలో శనివారం నాడు పండ్లతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఉపవాస విరమణ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి హాజరై, ముస్లిం సోదరులకు స్వయంగా ఖర్జూర తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “సమాజ అభివృద్ధి కోసం మత సామరస్యమే పునాది. మతాలు వేర్వేరు అయినా మానవత్వం ఒక్కటే. అందరూ ఐక్యంగా ఉంటేనే నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యం” అని అన్నారు.

అలాగే, “ప్రతి మతం శాంతి, సహనాన్ని బోధిస్తుందని. పరస్పర సహకారం,సామాజిక ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎండి సమీరుద్దీన్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్ గౌరవ అధ్యక్షులు మునీరుద్దీన్, అధ్యక్షులు ఇబ్రహీం, కోశాధికారి ఖలీల్, ఉపాధ్యక్షుడు అమీర్, కార్యదర్శి ,జానీ పాషా, ప్రచార కార్యదర్శి షాకీర్, కమిటీ సభ్యులు జాంగిర్ పాషా , సలీం, రషీద్, యూసుఫ్, అబ్బాస్ . నల్ల మధు తదితరులు పాల్గొన్నారు.









# పడమర ముత్యాలమ్మ దేవాలయానికి రంగులు వేస్తూ..దైవభక్తి చాటుతూ...

**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య) :** ఉగాది పండుగ వచ్చిందంటే మోత్కూరు పట్టణ ప్రాంతమంతా సందడి సందడిగా కనిపిస్తుంది. ఊరు వాడ చుట్టుపక్కల గుండాల, అడ్డగూడూరు , ఆత్మకూరు (ఎం) మండలాలలో ని వివిధ గ్రామాల ప్రజలు కూడా మోత్కూరులో జరిగే ఉగాది పండుగ ఉత్సాహంగా ఈ వేడుకలను చూడటానికి వస్తుంటారు..ఇంత ప్రాముఖ్యత కల్గిన ఈ దేవతల ప్రాముఖ్యత ను స్థానిక యువకుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్ గుర్తించి గత 4 ఏళ్లుగా పడమర ముత్యాలమ్మ ( సుందరయ్య కాలనీలో ఉన్న) దేవాలయానికి రంగులు పెయింటర్‌లతో వేయిస్తూ తన దైవ భక్తి చాటుకుంటున్నారు. ఈ దేవాలాయానికి ప్రజలు చూసి రంగు రంగులతో చక్కగా పెయింటింగ్ వేయించిన శ్రీనివాస్ యాదవ్ ను పలువురు అభినందిస్తున్నారు.

# మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు

**ఆత్మకూరు ఎం మార్చ్ 30 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో మసీద్‌లో మైనారిటీ సోదరులకు ఇఫ్తారు విందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ అధ్యక్షులు పోతగాని



మల్లేష్, బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు, ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,మాజీ ఎంపీటీసీ ధిగోజు నరసింహ చారి, నాగం లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,ముస్లిం సోదరులు,సీనియర్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న గడ్డం శ్రీను

### - శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత

**నల్లగొండ, మార్చి 29(వార్త వేదిక):** సత్య న్యూస్ ఛానెల్ వారు నిర్వహించిన ఉగాది సత్య ఆత్మీయ పురస్కారం -2025 కి ప్రముఖ వాగ్గేయకారుల రంగంలో ప్రముఖంగా ప్రతిభ కనబరిచిన గడ్డం శ్రీనును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంను ఉగాది



సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, న్యూస్ ఛానెల్ ప్రముఖుల చేతుల మీదుగా అభినందన పత్రం, అవార్డు ను అందజేశారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 29-03-2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 20,42,139/-**

**శ్రీ స్వామి వారికి 1100 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 55,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 90,450/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 4,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,19,100/- |
| వ్రతాలు | - | 25,600/- |
| వాహన పూజలు | - | 4,300/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 18,750/- |
| పాతగుట్ట | - | 7,450/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,90,000/- |
| యాదఋషి నిలయం | - | 30,108/- |
| సువర్ణ పుష్పార్చన | - | 55,600/- |
| శివాలయం | - | 7,200/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరణి | - | 700/- |
| ప్రసాదవిక్రయం | - | 7,32,080/- |
| లాకర్స్ | - | 360/- |
| అన్నదానం | - | 16,817/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 5,05,853/- |
| ఇతరములు | - | 17,500/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గట్టుప్పల, మార్చి 29.వార్త వేదిక సూర్య:** గట్టుప్పల మండల కేంద్రం లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ,టీడీపీ మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య కార్యదర్శి ఎండి పాషా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి టీడీపీ జెండా ఎగురవేసి కేకు కటింగ్ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యవస్థను అనేక సంక్షేమ ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు, టీడీపీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని తెలియజేశారు , ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య ,కార్యదర్శి ఎండి పాషా ,బొల్లా శంకరయ్య, చిలువేరు నాగరాజు, పెట్టుగాల్ల అంజయ్య, కంప రాములు, శ్రీశైలం, సురేపల్లి నర్సింహా, బొల్లా శ్రీకాంత్ ,చింతాకాయల రాజు ,తదితరులు పాల్గొన్నారు

## డాక్టరేట్ పొందిన రాజుకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన సామాజిక సేవ నిర్వాహకులు , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బత్తిని రాజు గౌడ్"ను శనివారం నాడు పనకబండ గ్రామంలో బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ ఆధ్వర్యంలో రాజుకు శాలువతో ఆత్మీయ



సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజు సామాజిక సేవలో మరింత ముందుకు తీసుకపోవాలని, భవిష్యత్ లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిని తిరుమల్లేష్, పైళ్ల బుచ్చయ్య , బత్తిని ప్రభాకర్, నల్లపోగుల సతీష్, బత్తిని చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణానికి రెండు కోట్ల నిధులు కేటాయించే విధంగా ప్రతి ప్రాదనలు

**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు సింగిల్ విండ పరిధిలో గోదాం నిర్మాణానికి రూ.. రెండు కోట్ల రూపాయలు కేటాయించాలని సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు



తెలిపారు. శనివారం నాడు నాగార్జున రైతు సేవా సహకార సంఘంలో 57వ , సర్వ సభ సమావేశం చైర్మన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ పరిధిలో సభ్యులు ఎవరైనా ఆ కాలం మృతి చెందితే వారి దహన సంస్కారాలకు రూ...10000 చెల్లించుటకు డిసిసిబి చైర్మన్ ను కోరినట్లు చెప్పారు. అంటారు తీసుకున్న సభ్యులు వారు సంవత్సరంలోపు వడ్డీ చెల్లించినట్లయితే 3% వడ్డీ రాయితీ బ్యాంకు నుండి చెల్లించుటకు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్లు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, ఆకుల వెంకటేశ్వర్లు, పురుగుల మల్లయ్య, ముత్తయ్య, సామా పద్మా రెడ్డి, తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, సంఘం కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### - బాలరాజు గౌడ్

**మోత్కూరు, మార్చి 29 (వార్త వేదిక సూర్య):** ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మందుల షామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. శనివారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల కిందటనే రాజకీయాలలో అడుగు పెట్టిన సామేల్ నాటి నుండి నేటి వరకు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ..2023 సం..లో శాసనసభకు ఎన్నికైన నాటి నుండి కూడా ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం



శ్రమిస్తున్నారని అన్నారు. ఏడాదిలో తుంగతుర్తి అభివృద్ధి కోసమై 1400 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రితో మంజూరు చేయించడమే కాకుండా పనులు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు.

రాష్ట్రంలో తుంగతుర్తి నియోజవర్గం చాలా వెనుకబడిపోయిందని నియోజవర్గం అభివృద్ధి చేసుకొనుటకై మందుల సామేల్ కు మంత్రివర్గంలో చోటు కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపాలని విజ్ఞప్తి చేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

### - నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు


**రామన్నపేట, మార్చి 29 (వార్తావేదిక సూర్య):** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రామన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజక వర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని



మరోసారి నిరూపితమైందన్నారు.. రాజీవ్ యువ వికాస పథకం ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు కాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకూ ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని యువతకు ఆయన సూచించారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, మార్చి 29 (వార్తావేదిక సూర్య):** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రాజమల్లయ్య మరణించగా అతని యొక్క ఇంటి



వద్ద శనివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. అలాగే బాచుపల్లి గ్రామంలో బొక్క పూలమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ,సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి, నాయకులు మారోజు అనంతచారి, పులిపలుపుల వీరస్వామి మిర్యాల మల్లేశం, మామిళ్ల అశోక్ ,గర్దాస్ విక్రమ్, బత్తిని మహేష్ ,మోటి నరేష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఆవుల సత్తయ్య ,కదారి శివ, నాగరాజు ,అశోక్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## యువ వికాసం కాంగ్రెస్ కొత్త నాటకం

### - మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, మార్చి 29 (వార్తావేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు జనవరి 26వ తేదీ రోజే పథకాలు అమలు చేస్తామని రైతు భరోసా నిధులు ఆరోజు రాత్రి విడుదల చేస్తామని చెప్పి నేటికీ మూడు నెలలైనా ఇంతవరకు రైతులందరికీ రైతు భరోసా నిధులు రాలేదు. అలాగే ఇండ్లకు సంబంధించి అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎవరికీ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియనే మొదలు కాలేదు.రైతు ఆత్మీయ భరోసా భూమిలేని రైతు కూలీలందరికీ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కరికి రైతు ఆత్మీయ భరోసా ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో మరలా ప్రజలను మోసం చేయడానికి రాజీవ్ యువ వికాసం అనే కొత్త నాటకానికి తెరలేపి మరలా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీళ్ల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు ,ఎండి అమీర్, నాయకులు మిరియాల మల్లేశం ,రామిని లక్ష్మణ్ ,ఎండి అజాజ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఆవుల సత్తయ్య ,మోటే నరేష్, ఎండి మోసబ్ బాసాని, రాజు ,లవణం ఉపేందర్ ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు.



## కురుమసంఘం ఎన్నికలు నిర్వహించాలి

### దొడ్డి కొమురయ్య 98వ జయంతిని విజయవంతం చేయాలి

**భువనగిరి,మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** కురుమ సంఘం యాదాద్రి జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం భువనగిరి పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షులు గవ్వల నరసింహ అధ్యక్షతన జరిగింది. కురుమ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో నిర్వహించి నూతనంగా గ్రామ కమిటీ,మండల కమిటీ, జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఏప్రిల్ 3 తేదీన గ్రామాలలో మండల కేంద్రాలలో కురుమ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని, ప్రభుత్వం అధికారికంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే జయంతి కార్యక్రమంలో కురుమలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరుమల్లయ్య కురుమ, కురుమ సంగం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు జాన సత్యనారాయణ కురుమ, నాయకులు డొకే బాలకృష్ణ కురుమ, పేరపు రాములు కురుమ, ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య కురుమ, కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ, దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, నాయకులు మోటె బుచ్చయ్యకురుమ, బర్ల డేవిడ్ కురుమ, ఏగ్గిడి శ్రీశైలం కురుమ, కౌడే మహేందర్ కురుమ, ఎమ్మె లక్ష్మయ్య కురుమ, బండ పర్వతాలు కురుమ, బిక్షపతి కురుమ, రేగు శేఖర్ కురుమ, కొన్నే మల్లేష్ కురుమ, శ్రీను కురుమ, తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### - గంగుల వెంకటరాజీ రెడ్డి

**రామన్నపేట, మార్చి 29(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల ప్రజ లకు, పల్లివాడ గ్రామ ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు ,అధికారులకు పత్రికా మిత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగుల వెంకట రాజిరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన తెలుగు సంవత్సరం నుంచి మీరు మీ కుటుంబాలు ఆరోగ్యంగా ఆనందంగా ఆర్థికంగా ముందుకు



సాగాలని కోరుకుంటూ ,రాబోయే రోజుల్లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

## నేడు రేపు ఎల్.ఆర్.ఎస్ ఫీజు మున్సిపల్ కార్యాలయంలో చెల్లించవచ్చు : మున్సిపల్ కమీషనర్

**మోత్కూరు, (వార్త వేదిక సూర్య):** ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మోత్కూరు పట్టణ ప్రజలు ఇంటి , నల్ల పన్నులతో పాటు ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించవచ్చని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ శనివారం.ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులు పండుగ సెలవు దినాల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆస్తి పనులు నల్ల పనులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి మోత్కూరు పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ఇఫ్తార్ విందును శనివారం నిర్వహించారు. మతసామరస్యాలకు రంజాన్ పండుగ



ప్రత్యేక అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, ముస్లిం ప్రతినిధులు సయ్యద్ సాధిక్ , సయ్యద్ ఎజాస్, సయ్యద్ అబ్బాస్, అన్వర్ గురుమియ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, చింటూ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ హీరో షోరూమ్‌లో అగ్నిప్రమాదం

### - తృటిలో తప్పిన ప్రమాదం

**మోత్కూరు మార్చి 29 వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీలక్ష్మి హీరో షోరూంలో శనివారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ ఏర్పడి షోరూమ్ లో మంటలు చెలరేగాయి. ముందుగా షోరూం ముందు ఉన్న ట్రాన్పార్మర్ పై మంటలు చిలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు త్రీవ రూపం రావడంతో పైనున్న విద్యుత్ తీగలు కిందికి రాలిపోయాయి . న్యూటన్




వైర్ తెగిపోయిన ఫలితంగా మొత్తం హై వోల్టేజ్ కు గురైంది. షోరూమ్ లో ఉన్న కంప్యూటర్ ,లిఫ్ట్ గృహపకరణాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలు ఆర్పి వేశారు. దీనికి తోడు స్థానికులు కూడా సహకరించడంతో నేను ప్రమాదం తప్పింది. షోరూం నిర్వాకులు మెట్టు మంగేష్ తెలిపిన ప్రకారం ఈ ప్రమాదంలో రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టమైందని.. అందుకు ప్రధాన కారణం ఇక్కడున్న ట్రాన్స్ పార్మార్ నేనని దీనిని ఇక్కడ నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

## పాటిమట్ల జెడ్పి హైస్కూల్‌లో ఉగాది పచ్చడితో సంబరాలు

**మోత్కూరు మార్చి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఉగాది



పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడి చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు సేవిస్తూ సంబరాలు చేసుకున్నారు.

## వేద ప్లే స్కూల్‌లో ఉగాది సంబరాలు

**భువనగిరి,మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** వేద ప్లే స్కూల్‌లో ఉగాది మరియు రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిల్లలకు ఉగాది మరియు రంజాన్‌కి సంబంధించిన ప్రత్యేకతను తెలిపి దానికి సంబంధించిన ఉగాది పచ్చడి మరియు రంజాన్‌కి సంబంధించిన స్వీట్ ను తయారు చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ పండుగలలో బాగంగా విద్యార్థులు ప్రత్యేకమైన



సంప్రదాయ దుస్తులు వేసుకొని ఆటపాటలతో పండుగ వాతావరణంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెల్దుర్తి నిఖిత, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .




## దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



**దేవరకొండ,మార్చి 29(వార్తా వేదిక సూర్య):** ఈ పండుగ కొత్త ఆశలు, ఆనందం, శాంతి, ఆరోగ్యం, మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నాను. ఉగాది అనేది మన సంప్రదాయాల గొప్పతనాన్ని సూచించే పర్వదినం. ఇది మన సంస్కృతిని, విలువలను, భవిష్యత్‌పై నమ్మకాన్ని ప్రతిబింబించే గొప్ప రోజు. ఈ కొత్త సంవత్సరం మీ జీవితాల్లో ఆనందం నింపాలి. ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలి. అభివృద్ధి మార్గంలో మన నియోజకవర్గాన్ని, మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి

**దేవరకొండ,మార్చి 29(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా నియమతులైన కేతవత్ శంకర్ నాయక్ గారికికొండమల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి శాలువ తో చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల



వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## వాలీబాల్ క్రీడాకారులకు బహుమతి అందజేసిన నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ,మార్చి 29(వార్తా వేదిక సూర్య):** క్రీడలతో క్రీడాకారుల మధ్య సత్సంబంధాలు పెరుగుతాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి లో మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్



లో విజేతలుగా నిలిచిన రాజమండ్రి జట్టుకు ఆయన శనివారం మొదటి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులలో క్రీడల వలన శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో క్రీడాకారులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తే రాష్ట్రాలకు దేశానికి మంచి పేరు తెచ్చి పెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డి అబీబ్,యండి ఆసిఫ్, ఎస్డి సయ్యద్ ,ఎస్డి నదీమ్, ఎస్ కే ఇలియాస్, యండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు

**చిట్యాల రూరల్, మార్చి 29(వార్తా వేదిక సూర్య):**
తెలుగు ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ప్రియదర్శిని మేడి కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆమె అన్నారు.



విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సొల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**ఏప్రిల్ 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను జయప్రదం చేయండి.**
**నల్లగొండలో పోస్టర్ ఆవిష్కరణ**

**నల్లగొండ టౌన్, మార్చి 29(వార్తా వేదిక సూర్య):**
చత్తీస్గడ్‌లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాదులో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, టి. ఫీ. ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్ సుధాకర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. స్థానిక గడియారం సెంటర్ లో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. దేశంలో ఇప్పటికె ప్రభుత్వ రంగాలను కర్పొరేట్ కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటివేయడానికి ఆఫరేషన్ కగార్‌ను



తీసుకొచ్చిందని అన్నారు, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చెస్తూ ఏప్రిల్ 8న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, బి. వి చారీ, రావుల వీరేశం, గండు నగేష్, చింతల వెంకట రమణ, బొమ్మపాల అశోక్, కత్తుల లింగస్వామి,బొల్లెద్దు రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనిఖీ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29, (వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలోపు ఎస్టిపి ని పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.

నల్గొండ పట్టణంలో సుమారు 80 శాతం ఇండ్లు 20 ఏళ్ల కింద సీవరేజ్ ట్రీట్మెంట్ అనుసంధానించబడ్డాయి

అని, n 2014లో 38 కోట్లతో ఎస్టిపి మంజూరైనప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం బాధాకరం అన్నారు.

నల్లగొండ పట్టణంలోనివెంకటేశ్వర కాలనీ ,రాఘవేంద్ర కాలనీ అన్నింటికీ ఎస్టిపి కనెక్షన్లు ఉన్నాయి అన్నారు. రానున్న 25 ,30 రోజుల్లో ఎస్టీపీని పూర్తి చేయమని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు .

సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పూర్తితో పాటు, చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తక్కిన 30% ఇండ్లకు కూడా ఎస్ టి పి కనెక్షన్లు ఇస్తాం అన్నారు .నర్సప్ప గూడ





వద్ద అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో ఎస్టిపి నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలి అని కోరారు. ప్రజలు ఇబ్బందులు పడే పని ఎప్పటికీ చేయమన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు, ప్రత్యేక అధికారి స్పెషల్ ఇంట్రెస్ట్ తో ఎస్టిపి నిర్మాణాన్ని పూర్తి చేయించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబు అహ్మద్ ఉన్నారు.

# మతతత్వంతో బిజెపి పాగా వేయాలని చూస్తుంది...

### రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది.

### కాంగ్రెస్ అణగారిన వర్గాల పార్టీ : ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29. (వార్తా వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర సన్నాక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, సంవిధాన్ కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడు అణగారిన వర్గాలకు రిజర్వేషన్, రాజకీయ ప్రాముఖ్యత కల్పించాడని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తుందని ఆరోపించారు.

బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జైశ్రీరామ్ నినాదంతో మతతత్వం పేరుతో బాగా వేయాలని చూస్తుందని విమర్శించారు. మోడీ, అమిత్ షా భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు.

ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీనేని పేర్కొన్నారు. మతతత్వంతో పాలన సాగిస్తే ప్రజల భవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అణగారిన వర్గాలు, అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా గ్రామాలలో పాదయాత్ర నిర్వహించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు.

సీడ్ కార్పొరేషన్ చైర్మన్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందని పేర్కొన్నారు. మతతత్వంతో పాలన సాగిస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామంలో పార్టీ పటిష్టత కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ చైర్మన్ మల్లాది పవన్, కో-ఆర్డినేటర్ శత్రు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని ,కాంగ్రెస్ పార్టీ వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని స్పష్టం చేశారు.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముందు చూపుతో అణగారిన వర్గాల సంక్షేమం కోసం భారత రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు.

కేంద్రంలోని నాయకులు రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

జై బాపు, జై భీమ్, జై సన్నిధానం నినాదాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29 (వార్త వేదిక సూర్య):**
తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మామిడి తోరణాలు, పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా రేపు సూర్యాపేటలో ప్రారంభించుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ అమలు చేస్తూ.. పరిశ్రమల స్థాపన, ఉద్యోగ నియామకాలు, చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం.. ఈ నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు. జీవితం.. తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి : సీపీఎం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29, (వార్త వేదిక సూర్య):**
ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 25 శాతం సబ్సిడీ చెల్లింపుకు గడువు పొడిగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం డి సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు ఆన్ లైన్ సాంకేతిక సమస్యలు తలెత్తుడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామందికి ఇప్పటివరకు ఎలాంటి మెసేజ్లు రాలేదని కనీసం దాని గురించి తెలుసుకోవడానికి వెళ్లిన మున్సిపల్ ఆఫీసుల్లో సర్వర్ బిజీ




అని చెప్తున్నారని అన్నారు. ఈ నెల 31 తో గడువు ముగిస్తుండడంతో ఆన్లైన్ సాంకేతిక సమస్యతో ఫీజులు చెల్లించలేని వారి పరిస్థితి ఏమిటని అన్నారు. పక్క పక్కన ఉన్న ప్లాట్ లకు కూడా ఎల్ఆర్ఎస్ ఫీజు భారీ తేడాతో ఫీజు నిర్ణయించ డుతుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఆటోమేటిక్ గా ఆన్లైన్ లోనే ఫీజు ఖరారు చేస్తుందని దానివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో దరఖాస్తులు చేసుకున్నవారు ఏ కారణం చేతనైనా వారి దగ్గర రసీదు లేకపోతే ప్లాట్ల క్రమబద్ధీకరణ ఫీజు చెల్లింపుకు తీవ్ర ఆటంకం జరుగుతుందని అన్నారు. సర్వర్ బిజీ, ఆన్లైన్ సాంకేతిక సమస్యల కారణంగా, ఉగాది, రంజాన్ పండుగ నేపద్యంలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువు మరో నెల రోజులు పొడిగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహా, భూతం అరుణ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**చౌటుప్పల్, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14వ వార్డ్ లో గల వేలకుర్తి గోవింద్ చారి కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు తో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 42500/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ కౌన్సిలర్ సందగాళ్ళ విజయ- సతీష్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తండా లక్ష్మమ్మ, సప్పిడి యాదమ్మ, విజయ, ధనమ్మ, సరిత, రేణుక, ఝాన్సీ, పారిజాతం, మమత, అండాలు, శాంతి, తదితరులు పాల్గొన్నారు.,

## నేల తల్లిని కాపాడుదాం... సహజ వనరులను సంరక్షించుదాం

**చౌటుప్పల్,మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** అక్షరా కళ భారతి సాహిత్య , సంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నేల తల్లిని



కాపాడుదాం... సహజ వనరులను సంరక్షించుదాం అనే అంశంపై పద్య , వచన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు పోటీలో పాల్గొన్న వారికి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు ఈ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో నీ నేలపట్ల గ్రామానికి చెందిన దబ్బటి శేఖర్ ప్రోత్సాహక బహుమతి సాధించిన శుభ సందర్భంగా బాసర,( ఐ.ఐ. ఐ.టి ) వైస్ ఛాన్సలర్ అలిసేరి గోవర్ధన్ , అక్షర కళాభారతి సాహిత్య , సంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు చేతుల మీదుగా దబ్బటి శేఖర్ కు ఘనంగా సన్మానం చేసి అభినందిస్తూ మెమెంటో , ప్రశంసా పత్రం అందజేశారు . ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థ కి ఉగాది ని పురస్కరించుకొని ఇలాంటివి కార్యక్రమాలు చేస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు , పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య , అధ్యక్షులు సత్తయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ

**భువనగిరి,మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో భాగంగా 250 మంది అన్న ప్రసాదం స్వీకరించినారు, ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్ కోశాధికారి బచ్చు రమేష్ మాజీ అధ్యక్షులు పసుపూనూరి మనోహర్, పాలకుర్తి వేణుమాధవ్ మరియు సభ్యులు మార్త సంతోష్ కుమార్, బిజ్జాల మల్లేష్, పొద్దుటూరి శ్యాంసుందర్, మరియు బిజ్జాల శ్రీనివాస్, జైన్ రవీందర్ గుప్తా, బింగి వైకుంఠం, బింగి సన్నీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయకుమార్

**హైదరాబాద్, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం తార్నాక లో,మాణికేశ్వరి నగర్లో ఘనంగా నిర్వహించారు.





అదేవిధంగా గండికోట విజయ్ కుమార్ ఆహ్వానం మేరకు చొప్పదండి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడపల్లి హరీష్ ముఖ్యఅతిది గా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత 43 సంవత్సరాల క్రితం అన్న నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ, అనే నినాదంతో పార్టీని బలోపేతం చేసి తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి దేశ చరిత్రలో చరిత్ర సృష్టించారని హరీష్ అన్నారు అనంతరం గండికోట విజయ్ కుమార్ మాట్లాడుతూ 1995లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనలో హైటెక్ సిటీ ,ఎయిర్పోర్ట్ ,ఔటర్ రింగ్ రోడ్ ప్లాంట్ అత్యాధునిక నగరాన్ని సైబరాబాద్ నిర్మించి ఐటి డెవలప్మెంట్ చేసి చిరస్థాయిగా తెలుగు ప్రజలలో తెలుగుదేశం పార్టీని నిలిపారు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వైభవాన్ని సంతరించుకుంటుందని అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట బుచ్చయ్యా ,రాష్ట్ర SC సెల్ నాయకులు బొట్టు సురేష్ ,సహాదేవ , MD.నాసర్,ప్రభాకర్,రాము,మహేష్,నరసింహ,బాలాజీ,గోపి,గుణ ,గిరిబాబు, నితీష్,రాజేష్,శ్రీను, నరేందర్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయం ముట్టడి

### ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి
### మోరిగాడి చంద్రశేఖర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్

**గుండాల (వార్తా వేదిక సూర్య):** శనివారం రోజున ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని పట్టణంలోని పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిన్న జరిగిన పాదయాత్ర ముగింపు సందర్భంగా నేడు మున్సిపల్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోడీ గారి చంద్రశేఖర్ లు పట్టణంలోని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు వితంతు బీడీ కార్మిక పెన్షన్ వికలాంగ ఒంటరి మహిళ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ఇల్లు నిర్మించడం కోసం ఇంటి స్థలం లేని పేదలకు పట్టణంలో ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు పేదల సమస్యలు పరిష్కరించాలని నిన్న జరిగిన పాదయాత్ర ఆలేరు పట్టణ వ్యాప్తంగా ప్రజలతో మాట్లాడి నేడు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా పిలుపు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పట్టణంలోని అనేక ప్రాంతాల నుండి పేదలు దరఖాస్తులు తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నివసించారు అదేవిధంగా



పట్టణంలో మౌలిక వసతుల కల్పన కోసం సృష్టి పెట్టాలని సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాలయం వరకు ములుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య బస్తి నుండి పెద్దవాగు వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య బస్తి నుండి జాతీయ రహదారి వరకు రోడ్డు వేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న పెద్దమ్మ వాడ కుమ్మరి బస్తీలను రక్షించడం కోసం పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని ఆలేరు పట్టణ ప్రజల తాగు సాగునీరు తీర్చడం కోసం తక్షణం ఆలేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలని ఆలేరు పెదబాబు బ్రిడ్జిని వెల్ప్ చేయాలని ఆలేరులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలని ఈదుల వాగు రత్నాల వాగులపై నిర్మాణం చేయాలని అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని ఆలేరు పట్టణంలో రైల్వే గేట్ వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఇలా పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా సిపిఎం నాయకులు ఈ విషయాలను స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గారికి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు అన్నిటిని స్వీకరించి వాటిని మళ్లీ వెరిఫికేషన్ పంపిస్తామని నిజంగా అర్హులకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు రేషన్ కార్డు రాకపోతే వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు గనగాని మల్లేష్ వడ్డేమాన్ బాలరాజు మొరిగాడి మహేష్ చెక్క పరశురాములు దార్ల సిద్ధులు కటకం సుదర్శన్ మోరిగాడి లక్ష్మణ్ మరిగాడి అశోక్ బర్ల సిద్ధులు ఘనగాని రాజు గొడుగు దాసు యాసారపు ప్రసాద్ మొరిగాడి స్వరూప అయిలి చంద్రకళ అయిలి అంజమ్మ ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలి

### సుజాత నాయక్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్

**హైదరాబాద్, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** ప్రపంచ నీటి దినం సందర్భంగా పది రోజుల పాటు నీటి దినోత్సవాలు జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హస్తినాపురం ఆర్ కె ఆర్ ఎంక్లేవ్ లో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్, జలమండలి మేనేజర్ సత్యనారాయణ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ పాల్గొన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సిటిజన్స్, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంకుడు గుంతను పునరుద్ధరింప జేసి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇసుకను పోయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ ర్యాలీని ప్రారంభించగా సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ఇంకుడు గుంతలు నిర్మిద్దాం వర్షపు నీటిని ఒడిసి పడుదాం నీటి వృధా అరికడదాం అని నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం జరిగిన సమావేశంలో కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి అన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలి తెలిపారు. మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి కావలసిన సాంకేతిక సలహాలు సూచనల కోసం తమ సిబ్బందిని లేదా



జలమండలి సౌజన్యంతో పనిచేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం జల సంరక్షణ సహజ వనరుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఆర్కేఆర్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అన్నారు. వారు గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిరంతరం కృషి చేస్తుండడం అభినందనీయం



అన్నారు. తమ కాలనీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జల మండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి టిఓ నర్సింగ్ రావు, అఖిల్, కాలనీవాసులు పి జంగారెడ్డి సెక్రటరీ, కొండల్ ట్రెజరర్, కిరణ్ కుమార్, లింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రాజు, టెక్కీ రైడ్ వ్యవస్థాపకులు రాఘవేందర్, రామచంద్ర వర్ధన్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# రుచుల కలయిక... అనుభవాల ప్రతికయే "ఉగాది"

### - భావాలను ఇమిడి ఉన్న పదార్థాలే...ఉగాది పచ్చడి
### - మంచి, చెడుల విలీనమే ఆనంద జీవితం

ఉగాది లేదా యుగాది, సంవత్సరాది అంటే తెలుగు సంవత్సర ప్రారంభం అని అర్దం. హిందూ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర దినోత్సవం మరియు దీనిని భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలలో ఘనంగా జరుపుకునే పండుగ. ఈ చక్ర క్రమం వాస్తవానికి 60 సంవత్సరాలు కలిగి ఉంటుంది, ప్రతి సంవత్సరం వ్యక్తిగతంగా పేరు పెట్టబడింది. ప్రతి సంవత్సరం మొదటి రోజును 'ఉగాది' అంటారు. ఉగాది అనే పదాన్ని రెండుగా విభజించవచ్చు ఉగా అంటే నక్షత్రాల గమనం మరియు ఆది అంటే ప్రారంభం. ఇది చైత్ర మాస మొదటి రోజున ఉత్సవంగా పాటిస్తారు. ఇది సాధారణంగా మార్చి చివరిలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వస్తుంది. ఇది కొన్నిసార్లు అమావాస్య తర్వాత 27వ నక్షత్ర రేవతితో వస్తుంది. ఉగాది రోజు మార్చి విషువత్తు తర్వాత మొదటి అమావాస్య నాడు తిరుగుతుంది.

ఈ రోజును నేలపై ముగ్గులు, రంగోలి అని పిలువబడే రంగురంగుల నమూనాలను గీయడం, తోరణం అని పిలువబడే తలుపులపై మామిడి ఆకుల అలంకరణలు, కొత్త బట్టలు వంటి బహుమతులు కొనుగోలు చేయడం మరియు ఇవ్వడం, పేదలకు దానధర్మాలు చేయడం, నూనెతో మసాజ్ చేయడం తర్వాత ప్రత్యేక స్నానాలు చేయడం, పచ్చడి అనే ప్రత్యేక ఆహారాన్ని తయారు చేయడం మరియు పంచుకోవడం మరియు హిందూ దేవాలయాలను సందర్శించడం ప్రత్యేకంగా జరుపుకుంటారు.

పచ్చడి అనేది తీపి, పుల్లని, ఉప్పగా, చేదు, వగరు మరియు కారంగా ఉండే అన్ని రుచులను కలిపే ఒక ముఖ్యమైన పండుగ ఆహారం. తెలుగు మరియు కన్నడ హిందూ సంప్రదాయాలలో, రాబోయే నూతన సంవత్సరంలో అనుభవాల యొక్క అన్ని రుచులను ఆశించాలనెదే సంకేత జ్ఞాపకం ఇది

యుగాది లేదా ఉగాది అనే పేరు సంస్కృత పదాలైన యుగ (యుగం) మరియు ఆది (ప్రారంభం) నుండి ఉద్భవించిన నూతన యుగం ప్రారంభం. యుగాది లేదా ఉగాది చైత్ర శుద్ధ పాద్యమి లేదా భారతీయ చైత్ర మాసం యొక్క ప్రకాశవంతమైన సగం మొదటి రోజున వస్తుంది. ఈ పండుగకు తెలుగు ప్రజలు ఉగాది అనే పదాన్ని ఉపయోగిస్తారు మరియు కన్నడిగులు యుగాది అనే పదాన్ని ఉపయోగిస్తారు. రాబోయే సంవత్సరం – మొత్తం జీవితంలో – కేవలం తీపి అనుభవాలను మాత్రమే కాకుండా, తీపి, పులుపు, ఉప్పగా మరియు చేదు భాగాల కలయికను కలిగి ఉంటుంది. వివిధ పదార్థాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నట్లే, ఏ సంఘటన పూర్తిగా మంచిది లేదా చెడు కాదని గుర్తుచేస్తుంది. చేదు అనుభవాల మధ్యలో కూడా, తీపి క్షణాలు ఉంటాయి. రుచి అనుభవం కూడా తాత్కాలికమైనది మరియు అశాశ్వతమైనది అని కూడా గుర్తుచేస్తారు. అలాగే, జీవితం కూడా, మరియు బాధ మరియు ఆనందాన్ని సరైన తాత్కాలిక దృక్పథంలో ఉంచడం నేర్చుకోవాలి.

ఈ పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో పులిహోర, బొబ్బట్లు భక్షలు/ పోలెలు/ ఒలిగలే,



నూతన సంవత్సర బూరెలు మరియు పచ్చడి వంటి ఆహారాలు మరియు పచ్చి మామిడికాయతో ప్రత్యేక వంటలు తయారు చేసుకుంటారు. వీటిలో, పచ్చడి లేదా ఉగాది పచ్చడి అత్యంత ముఖ్యమైనది. మరియు తీపి, పుల్లని, ఉప్పు, కారంగా, చేదు మరియు ఆస్ట్రింజెంట్ అనే ఆరు రుచులను అందించే పదార్థాలను కలిపి చట్నీ లాంటి వంటకాన్ని కలిగి ఉంటుంది. ఈ పండుగ హిందూ ఆహారాన్ని చింతపండు పేస్ట్ (పుల్లని), వేప పువ్వులు (చేదు), బ్రౌన్ షుగర్ లేదా తీపి బెల్లం (తీపి), టేబుల్ సాల్ట్ (ఉప్పు), పచ్చి మిరపకాయ (కారంగా) మరియు పచ్చి మామిడి (ఆస్ట్రింజెంట్) నుండి తయారు చేస్తారు. ఇది కొత్త సంవత్సరంలో సహేతుకంగా ఆశించవలసిన జీవితంలోని సంక్లిష్ట దశల యొక్క ప్రతీకాత్మక జ్ఞాపిక.

ఉగాదిలో ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాద్యమి నాడు వచ్చే ఈ పర్విదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. మరికొన్ని రోజుల్లో శార్వారి నామ సంవత్సరానికి ముగింపు పలికి 'ప్లవ' నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

#### ఉగాది ఎందుకు జరుపుకుంటారు


చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాద్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా, ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

#### ఉగాది పచ్చడి ప్రాముఖ్యత

ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక.

బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీక
ఉప్పు- జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం
వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలు
చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు
పచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు
కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు

తెలుగు వారే కాకుండా మరాఠీలు కూడా ఈ రోజు 'గుడి పద్వా'గా, తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతో, సిక్కులు 'వైశాఖీ'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్' గా జరుపుకుంటారు.



మార్చి, 30 ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలతో...

- బత్తుల గణేష్, జర్నలిస్ట్

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ముఖ్యమంత్రి సహాయక నిధి నిరుపేద ప్రజలకు వరం లాంటిది...

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి


**నల్లగొండ జిల్లా ప్రతినిధి,మార్చి 29.( వార్తా వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయకనిధిపేద ప్రజలకు వరం లాంటిదని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి వెల్లడించారు. శనివారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సంవత్సరానికి దాదాపు 1000 కోట్లకు పైన రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుంది. అన్నారు.

ముఖ్యమంత్రి సహాయక నిధి నిరుపేద ప్రజలకు వరం లాంటిదని, పార్టీలకతీతంగా సిఎంఆర్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు.

సీఎంఆర్ ఎఫ్ ఫండ్ విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వివిధ అనారోగ్య కారణాల విద్య వివిధ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 49 మందికి 13 లక్షల, 66 వేల. సిఎంఆర్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాలు కలిగిన రైతులందరికీ తక్షణమే రుణమాఫీ నిధులు జమ చేయాలి

### -చికిలం మెట్ల అశోక్



**చిట్యాల రూరల్, మార్చి 29(వార్తా వేదిక సూర్య):** ఏపీజీవీబీ బ్యాంకు జనవరి 1న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనమైనందున ఆ బ్యాంకు ఐఎఫ్ సి కోడు మారడం వల్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ఖాతాలు ఉన్న రైతుల ఖాతా నెంబర్లు ఏపీజీవీబీ గా ఉన్నప్పుడు తీసుకున్నవి కావడంతో వారి ఐ ఎఫ్ సి కోడు పాతది ఉండడం వల్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ కాలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే బ్యాంకు ఐఎఫ్ సి కోడ్ మార్చి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులందరికీ రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో కోరారు.

# విశ్వవిద్యాలయ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ

### ఎంజియూ ఆకస్మిక పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29. (వార్త వేదిక సూర్య):** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సర్వదా సిద్ధమని శనివారం ఆకస్మిక పర్యటనలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. పునరుద్ఘాటించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను బడ్జెట్ గా మార్పునకు మరియు కొత్త కోర్సుల ప్రవేశ పెట్టే ప్రణాళికలను అందించాలని సూచించారు. ఉత్తమ పరిశోధనలు జరగాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధి కి మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలని



సూచించారు. నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సుధారాణి, డా. మారం వెంకటరమణారెడ్డి, డా నీలకంఠం శేఖర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ని కలిసిన మండల కాంగ్రెస్ నేతలు...

**నాంపల్లి మార్చి 29 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ఎంఎల్ఏ కోటలో ఎమ్మెల్సీ అయిన సంధర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ నేతలు ఆయనను శాలువాతో కప్పి



సన్మానించారు. అనంతరం స్వీట్లను తినిపించారు. శంకర్ నాయక్ గారిని కలిసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య , మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్ , రేవలి కొండల్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు గాదేపాక నాగరాజు..పాల్గొనడం జరిగింది..

# ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి

- చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి
- చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి సాగు త్రాగునీరు అందించి మండల ప్రజలను రైతులను ఆదుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ డిమాండ్

**చౌటుప్పల్, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి రైతులను ప్రజలను ఆదుకోవాలని తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ప్రకటించి నిధులు కేటాయించాలి చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం సిపిఎం పోరుబాట కార్యక్రమాల్లో భాగంగా ఆర్డీవో ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహించి ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జహంగిర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు 2500/- రూపాయలు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో ని లవని పట్టాలు పట్టా భూములు ధరణి నిషేధం జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది గురవుతున్నారు రైతులకు ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలి మం దో లా గూడెం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెం(458)(327)(289) మం దో ల గూడెం సింగరా చెరువు ఈ నిరుపేద రైతులకు భూ సమస్య పరిష్కరించి పాస్బుక్కులు ఇవ్వాలని కోరుతున్నాము. చౌటుప్పల్ లో ఉన్న వంద పడకల హాస్పిటల్ ని పూర్తి చేయాలి మండలానికి సాగు త్రాగు నీరు పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణ జలాలను అందించాలి ఫిలాయి పెల్లి కాల్వ నుండి పిల్ల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలి ఎండిన పంటలకు నష్టపరిహారము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం మద్దతు ధర కల్పించాలి కింటాలుకు వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి రైతందానికి రెండు లక్షల పైనున్న రుణమాఫీ చేయాలి.

జాతీయ గ్రామీణఉపాధి పథకంలో పని కో రిన అందరికీ పని కల్పించాలి రోజుకు ఎనిమిది వందలు దినసరి కూలీ ఇవ్వాలి అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 ఇవ్వాలి అరులైన పేదలందరికీ ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు రాజీవ్ వికాస్ పథకం మంజూరు చేయాలి గ్రామాలలో



మంచినీరు కరెంట్ సమస్యలు అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం మౌలిక వసతులు కల్పించాలి ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్య నిత్యవసర వస్తువులను అందించాలి మధిర తండాలలో నూతన రేషన్ షాపులను ప్రారంభించాలి స్థానిక పరిశ్రమలలో వెదజల్లే వ్యర్థాలను వాయు కాలుష్యాన్ని అరికట్టాలి స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి గతంలో లేవట్ 10% భూములు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి గ్రామకంఠం ప్రభుత్వ భూములను అన్యాకాంతం కాకుండా కాపాడాలి పై సమస్యలన్నీయు సిపిఎం పోరు యాత్ర ద్వార గుర్తించిన స్థానిక సమస్యలు మహాధర్నా ద్వారా సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము

ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష, రాగిరికిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్ చింతల సుదర్శన్, బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం పొట్ట శ్రీను పల్లె మధు కృష్ణ బోధస్ వెంకటేష్ ఆదిమూలం నందీశ్వర్ మీసాల శీను కొంతం సుశీల రోడ్డ సోని చెరుకు లక్ష్మమ్మ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరిక అలివేలు శాఖ కార్యదర్శి లు రత్నం శ్రీకాంత్ గండని మహేష్ జక్కిడి రమణారెడ్డి కంచర్ల రాజు నేరేడు మహేష్ రాజు షావుకారి కంచర్ల రాజు, బాలగోని బాలరాజు గంగిడి శ్రీనివాస్ రెడ్డి ఇటబోయిన శేఖర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి పల్లె శివకుమార్ జంగిలి కృష్ణ ఎ ఎలుక రాజు యాదగిరి యాట బాలరాజ్ యాట అశోక్ లక్ష్మారెడ్డి చప్పిడి భూపాల్ రెడ్డి జంగి లి మహేష్ జంగిలిసాయి నీల రవికుమార్ మంద బుచ్చిరెడ్డి మానే కుమార్ కొండే అంజయ్య డివైఎఫ్ఐ సుజిత్ ఎస్ఎఫ్ఐ శ్రీను రాపోల్ పద్మ ఎలక రాజు సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ముందు ధర్నా

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

**యాదాద్రి భువనగిరి, మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని వార్డులలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పర్యటనలు చేసి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికై మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేసి కమిషనర్



జి.రామలింగం కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వార్డులలో రోడ్లు, మోరీలు, వీధిలైట్లు సమస్యలు పేర్కొన్నాయని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుస్సేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు నాలుగు సంవత్సరములు అవుతున్న అది నిరుపయోగంగా ఉన్నదని దానిలో నీరు నింపి నల్లాల ద్వారా కాలనీ ప్రజలకు సరఫరా చేయాలని అన్నారు. అర్బన్ కాలనీలో అండర్ డ్రైనేజీలు పూర్తి చేయాలి మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్డు వేయాలని పాత వివేరా హోటల్ వెనక భాగంలో ఉన్న కాలనీలో పై భాగమునకు నీటి కోసం మ్యానువల్స్ ఫిట్టింగ్ ఏర్పాటు చేయాలని సింగన్నగూడెం, ఎల్బీనగర్లో, రాంనగర్, తారకరామా నగర్ లో అండర్ డ్రైనేజీ, రోడ్లను వేయాలని అన్నారు. అలాగే పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా దగ్గర ప్రజల సౌకర్యార్థం నిర్మించినటువంటి ఇంటిగ్రేట్ మార్కెట్ భవనం పనులు పూర్తి అయిన ఇంకా ప్రారంభించలేదు కనుక వెంటనే ప్రారంభించాలని అంబేద్కర్ భవనాన్ని కూడా ప్రారంభించాలని సింగన్నగూడెం దగ్గర శాంక్షన్ అయినటువంటి అండర్ పాస్ బ్రిడ్జిని వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఇంటి టాక్స్‌లు, నల్ల బిల్లులు అపరాధ వడ్డీ రుసుములను మాఫీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సమస్యలు పరిష్కారం కాని ఎడల భవిష్యత్తులో పోరాటాల నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి, పట్టణ కమిటీ సభ్యుడు వల్దాసు అంజయ్య, దండు గిరి, పట్టణ నాయకులు మాయరాణి, ఎండి రియాజ్, తాళ్లపల్లి హరీష్, ఎండి జావిద్, బి నరేష్, తూర్పాటి లింగం గౌటిమంగా, లక్ష్మీబాయి, బండారు నవనీత, బొమ్మలత తదితరులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్

**దేవరకొండ మార్చి 29(వార్తా వేదిక సూర్య):** ముస్లిం సోదరుల పవిత్రమైన "రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ నియోజకవర్గం ఎంఎస్ఎఫ్ దేవరకొండ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ రంజాన్‌ను 'రమదాన్ ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. దానధర్మాలు చేస్తారు. పండుగ అనేది ఏ మతానికి, కులానికి సంబంధించినది అయినా కావచ్చు, దాని వెనుక అద్భుతమైన సందేశం ఉంటుంది. అలాగే రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం. కార్యక్రమంలో ఇమాము అక్బర్ రషీద్ జాంగిర్ ఆజాద్ మౌలానా షరీఫ్ ఖాసీం గౌస్ నజీర్ రాజు, అది నారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

### తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29 .(వార్త వేదిక సూర్య):**



తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో ప్రజలం దరూ సుఖసంతోషాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. బంధుమిత్రులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయంగా ఉగాది పండుగను జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు .

# తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29. (వార్త వేదిక సూర్య):** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో టీజీవోస్ గౌరవ అధ్యక్షులు ముజీబుద్దీన్, టీజీవోస్ అసోసియేట్ అధ్యక్షులు అమరేందర్, కోశాధికారి సందీప్ , ఉపాధ్యక్షులు గూడ వెంకటేశ్వర్లు , టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు



నాగిళ్ళ మురళి కార్యదర్శి శేఖర్ రెడ్డి మరియు జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పాల్గొన్న అధికారులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అందరూ ఐకమత్యంగా ఉండి అన్ని పండుగలను జరుపుకోవాలని కోరుకోవడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో టీజీవో నాయకులు మరియు టీఎన్జీవో నాయకులు పాల్గొనడం జరిగింది.

# రంజాన్ పండుగ సందర్భంగా 23వ వార్డులో నివసిస్తున్న మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**యాదాద్రి భువనగిరి మార్చి 29 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి మునిసిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో నివసిస్తున్న మైనార్టీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగలలో రంజాన్ పండుగ కూడా ప్రముఖమైందని అన్నారు చెడు భావనలని అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు ప్రేమ దయ సౌభ్రాత్య గుణాలను పంచుతాయని ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వయోవృద్ధుల వరకు కూడా కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విశేషం అన్నారు రంజాన్ మాసం



మత సామ్యరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుందని హిందూ ముస్లిం భాయి భాయి లౌకికవాదం మన జన్మ హక్కు అని అంటూ భువనగిరి పట్టణంలో ముస్లిం సోదరి సోదరులందరూ ఆనందోత్సవాలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నువ్వుల రాజు, బర్రె నరేందర్ భుషపాక రవి గోపిరాజు ప్రభాకర్ రాము సాయి మహేందర్ నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**